## కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు



ఖోఖో పోటీల దృశ్యం

**మేడ్చల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల తొమ్మిదవ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి, ఈ నెల 9వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో మేడ్చల్ గురుకుల పాఠశాలలో ఏడు జో న్ల నుండి జోనల్ లెవల్ స్పోర్ట్స్‌లో గెలుపొందిన 1050 మంది బాలికలు ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. అందులో భాగంగా అథ్లెటిక్స్, ఖోఖో, క్యారమ్స్ పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం వరకు లాంగ్ జంప్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, త్రీ కే రన్, 600 మీటర్స్ రన్ పోటీలు ముగిశాయి. హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి రీజినల్ కో ఆర్డినేటర్ నాగ కళ్యాణి, జిల్లా కో ఆర్డినేటర్ సుధాకర్, క్రీడా పోటీల ఇంచార్జ్ రూతుమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభావతి, టెక్నికల్ మేనేజర్ రత్నపు ష్ప, పాఠశాల ప్రధానాచార్యులు శైలజ, ఉపాధ్యాయులు, ఆద్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మంబాపూర్‌లో ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం

**పెద్దేముల్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాలు, పూలమాలలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలపై సిఎం రేవంత్‌రెడ్డి తొలిసంతకం చేయడం హర్షనీయమని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని అన్నారు. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన వారిలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, మంబాపూర్,పెద్దేముల్, కోటపల్లి, రుక్మాపూర్, జనగాం, మదనంతాపూర్ తదితర గ్రామాల కాంగ్రెస్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, మైపూస్, మంతటి బుగ్గయ్య,కోహీర్ రవి, సంగయ్య, జ్ఞానేశ్వర్, శివానందం, శివకుమార్, ఎస్.రాములు, సందమోల్ల సురేందర్, సందమోల్ల శ్రీనివాస్, చిత్రశేఖర్, రాంచంద్రారెడ్డి, భీమ్లానాయక్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే వెంట యువనాయకుడు రుద్రారం మహీపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు ఇబ్రహీం, తదితరులు

## ప్రజా నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### సీనియర్ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :** జీవితంలో ప్రజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించే నాయకుడు మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. ఇబ్రహీం, ఖాదర్‌గోరి తదితరులు కొనియాడారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ అధికారిక ఎమ్మెల్యే కార్యాలయానికి ఎమ్మెల్యేగా గెలిచిన వీర్లపల్లి శంకర్ మొదటి సారి రావడంతో సీనియర్ మైనార్టీ నాయకులు ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... శంకరన్న ప్రజల మనిషి అని ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతారని వారు కొనియాడారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా ప్రజల కోసం షాద్‌నగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులు అధైర్యపడవద్దు అండగా ఉంటా..ప్రజల్లో ఉందాం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఏనుగు సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,పలువురు నాయకులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 10, ప్రభాతవార్త**

బిజెపి శ్రేణులు అధైర్యపడవద్దని, తాను అండగ ఉంటానని, ప్రజల్లో ఉందామని, ప్రజా సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉందామని, ఎంపి ఎన్నికల వరకు బిజెపి మరింత బలపడనుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా పరిదిలోని కీసర మండలం చీర్యాలలోని జయ మోహన్ పంక్షన్‌హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ఆయనతో పాటు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, జిల్లా బిజెపి రూ రల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిలు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ బిజెపి అభ్యర్థి,రాష్ట్ర పార్టీ కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానని, పార్టీ శ్రేణులతో కష్టసుఖాల్లోనూ వెన్నంటి ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉండి అన్ని విధాలుగ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రానున్న ఎంపి ఎన్నికల వరకు బిజెపి మరింత పుంజుకుంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బిజెపి ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి, బిజెపి జిల్లా రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, శోభారెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిలు జిల్లాల తిరుమలరెడ్డి,విజయకుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి నరేందర్, జిల్లా నాయకులు ఎస్.వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి హైమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పేద ప్రజలకు వరం : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలియజేస్తున్న డాక్టర్

**షాద్‌నగర్, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :** ఆరోగ్యశ్రీ పథకం ద్వార ఎంతో మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని రూ.10లక్షలకు పెంచుతూ తిసుకొచ్చిన పథకం ద్వార పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ జయలక్ష్మీ, ఆర్డీఓ వెంకట మాధవరావు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు తదితరులతో కలిసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ... ఆరోగ్యశ్రీ పథకంలో రూ.5లక్షల పరిమితితో వైద్య సేవలు అందించేవారమని ముఖ్యమంత్రి నిర్ణయంతో రూ.10 లక్షలుకు పెంచుతు మరింత మెరుగైన వైద్యం అందించేలా చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించి బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారురీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.





తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం భవనం

## ఎన్నికల కోడ్ ముగిసినా అభివృద్ధి పనులకు నోచుకోని తూంకుంట

### పలు వార్డుల్లో పెండింగ్‌లో పనులు

### పట్టించుకోని మున్సిపల్ అధికార యంత్రాంగం

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్నికల ఘట్టం పూర్తి జరిగి ఎన్నికల కోడ్ ముగిసినా తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టటానికి మరింత నిర్లక్ష్యం జరుగుతుందని, మున్సిపల్ అధికారులు కూడ పట్టించుకోవటం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో వివిధ వార్డులలో సుమారు 2కోట్ల రూపాయల వరకు పలు చోట్ల పలు అభివృద్ధి పనులు చేపట్టటానికి నిధులు మంజూరు జరిగి గతంలో టెండర్లు పూర్తి జరిగినప్పటికీ ఎన్నికల ఘట్టం ముగిసి వారం రోజులు దాటుతున్నా ఇంత వరకు అభివృద్ధి నిర్మాణ పనులకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టకపోవటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డుల వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వివిధ వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నిధులు మంజూరు అయినట్లు త్వరలో పనులు చేపడుతామని చెప్పినప్పటికీ ఎన్నికలతో కొత్త పనులు చేపట్టలేదని ఇకనైనా మున్సిపల్ కమిషనర్, సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి అభివృద్ధి పనులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అవసరమైతే తూంకుంట మున్సిపాల్టీ సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి పనులపై సమీక్షించాలని, సమస్యలు ఉన్నచోట్ల త్వరగా అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు స్పందించి కమిషనర్‌తో చర్చించి వెంటనే కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి ఎన్నికల కోడ్‌తో ఆగిన అభివృద్ధి పనులను త్వరగా చేపట్టటానికి చర్చించి నిర్మాణ పనులు ప్రారంభించటానికి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రోడ్లు, పలు అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయినట్లు వాటిని వెంటనే చేపట్టేలా అధికారులు కాంట్రాక్టర్స్‌తో చర్చించి పనులను చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే తూంకుంట మున్సిపాల్టీలో అభివృద్ధి పనులు నామమాత్రంగ జరుగుతున్నట్లు, ప్రజాప్రతినిధుల, సంబంధిత అధికారుల స్పందన ఉండదని పలు వార్డుల వారు కూడ వాపోతున్నారు. ఇకనైనా తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కమిషనర్ జైతురామ్‌లు చర్చించి టెండర్స్ అయిన పనులను వెంటనే చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని పలు వార్డుల వారు కోరుతున్నారు.



సిఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆసిఫ్ అలీ

## సీఎం రేవంత్‌రెడ్డికి అసిఫ్ అలీ శుభాకాంక్షలు

**కడ్తాల్,డిసెంబరు 10 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్‌రెడ్డికి రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ జడ్పీటిసి నుంచి టిపిసిసి వరకు ప్రతిపక్షంలోనే ఉండి ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనునిత్యం ప్రజలలో ఉంటూ అలుపెరగని పోరాటం చేస్తూ ఈ ఎన్నికలలో తన నాయకత్వంతో, ఐకమత్యంతో అందరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అలాగే కాంగ్రెస్ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించి పనిచేసిన కార్యకర్తలందరికి అభివాదాలు అన్నారు. నాకోసం పనిచేసిన, నా కోసం నిలిచిన ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

## పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఆరు గ్యారెంటీల్లో రెండు పథకాలు అమలు : జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** పేద ప్రజలకు మేలు చేసే పాలన అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయూత పేరుతో అమలు చేసిన రూ, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆదివారం మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో జడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. హామి ఇచ్చిన ఆరు గ్యారెంటీలల్లో ప్రభుత్వం చేపట్టిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని, ఇప్పటికే మహాలక్ష్మి పేరుతో అమలు చేసిన మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. ఈ పథకానికి మహిళా లోకం నుంచి మంది ఆదరణ వస్తున్నదని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ 10 లక్షల ఆమోదంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం పేదలకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్ స్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్ చాప రాజు, తహసీల్దార్ శైలజ, మండల వైద్యాధికారి శైలజ, మేడ్చల్ సీహెచ్‌సీ, శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య, ఆరోగ్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లోని సీహెచ్‌సీలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఎంపిడివోలు అభినందనలు



ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్న ఎంపిడివోలు మమతాబాయి, విజయలక్ష్మి, శ్రీనివాస్

**యాచారం,డిసెంబర్10,ప్రభాతవార్త** ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని నియెజకవర్గంలోని యాచారం ఎంపిడివో విజయలక్ష్మి, మంచాల ఎంపిడివో శ్రీనివాస్,అబ్దులపూర్‌మెట్టు ఎంపిడివో మమతాబాయి కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువలతో ఘనంగా ఆదివారం అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి మాట్లాడుతూ ..ఇబ్రహింపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం అందరు పని చేయాలని కోరారు.అధికారుల ప్రజాప్రనిధుల సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని సమిష్టిగా పనిచేచాలని సూచన చేశారు.ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేయాలని అన్నారు. అరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## క్రీడాకారులు ఉత్తమ శిక్షణతో ముందుకెళ్లాలి

### ఎఎఫ్ఐ పరిశీలకులు డాక్టర్ స్వాములు



జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులకు మెడల్స్,ప్రశంసాపత్రాలను అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త**

క్రీడాకారులు క్రీడా విలువలతో, ఉత్తమ శిక్షణలతో ముందుకు వెళ్లాలని అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఐ) పరిశీలకులు డాక్టర్ సొలపోగుల స్వాములు సూచించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ గ్రౌండ్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగ నిలిచి ఉత్తమంగ రాణించిన వారికి మెడల్స్‌ను, ప్రశంసపత్రాలను అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎఎఫ్ఐ పరిశీలకులు సొలపోగు స్వాములు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడలు క్రీడా పోటీలకు మొదటి మెట్టు అని ఈ స్థాయిలో క్రీడాకారులు మంచి శిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆయన సూచించారు. అండర్-14, అండర్-16విభాగాలలో నిర్వహించిన పోటీలు ఉత్సాహంగ జరిగినట్లు ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటిన 13 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని, ఎంపికైన క్రీడాకారులు మేడ్చల్ జిల్లా తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆర్.ప్రభుకుమార్, సెక్రటరీ స్టాన్లీ జోన్స్‌లు చేస్తున్న కృషిని పరిశీలకులు స్వాములు అభినందించారు. క్రీడాకారులకు అన్ని విధాల అసోసియేషన్ ప్రోత్సహిస్తుందన్నారు. పోటీల్లో మంచి ప్రతిభను చాటాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్‌భూపాల పల్లి జిల్లా సెక్రటరీ సమ్మన్న, జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రభుదాస్, వైస్‌ప్రసిడెంట్ అశోక్, దయాళ్, వీరశేఖర్, ప్రశాంత్, పిఇటిలు నరేశ్, సురేందర్, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు



జలాలుద్దీన్ ముల్తానీ బాబ దర్గాలో మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్యం మెరుగుపడాలని కోరుతూ ప్రార్థనలు చేసిన ముస్లీం సోదరులు, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్

**శామీర్‌పేట, డిసెంబరు 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్యం త్వరగా మెరుగు పడాలని కోలుకోవాలని కోరుతూ శామీర్‌పేట దర్గాలో పలువురు ముస్లీంలు, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ ప్రార్థనలు చేశారు. ఆదివారం శామీర్‌పేటలోని జలాలుద్దీన్ ముల్తానీ బాబ దర్గాలో వారు ప్రార్థనలు చేశారు. మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేసి కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రెండు పర్యాయాలు సిఎంగా కొనసాగి అభివృద్ధి దిశలో ముందుకు వెళ్లారని అన్నారు. రాష్ట్రంలో అనుకోని పరిణామాలు వచ్చి ప్రభుత్వం మారిందని, ప్రజలు మార్పు కోరుకోవటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, నైతిక విజయం బిఆర్ఎస్‌దేనని ఆయన అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆరోగ్యం మెరుగుపడాలని దర్గాలో ప్రార్థనలు చేశామని ఎండి అఫ్జల్‌ఖాన్ తెలిపారు. ఎండి అజ్మత్, సోహైల్ పలువురు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## తొవ్వేస్తాం.. అమ్మేస్తాం.. అడ్డుకునేది ఎవరు?

### పొలాల చదును పేరుతో మట్టిని కొల్లగొడుతున్న వైనం



రైతు పొలంలో యథేచ్ఛగా తోడేస్తున్న మట్టి

**షాద్‌నగర్, డిసెంబర్ 10, (ప్రభాతవార్త) :** భూమిని నమ్ముకు న్న రైతులు బీద వారిగా మిగిలి తే.... అదే భూమిలోని మ ట్టిని అమ్ముకుంటున్న అక్రమార్కులు ధనవం తులుగా మారిపోతున్నారు. రియల్ భూం పుణ్యామంటూ రైతుల పొలాల్లోని మట్టిని భూబకా సురులు ఇష్టాను సారంగా తొవ్వేస్తున్నారు... అమ్మేస్తున్నారు... మమ్ములను అడ్డుకునేది ఎవరు అంటూ...? ఎదేచ్ఛగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం షాద్‌నగర్ నియోజకవ ర్గంలోని ఫరూఖ్‌నగర్ మండల చుట్టు పక్కల గ్రామాల్లో ఈ విధమైన తంతు మరి ఎక్కువైపోయింది. ఓ సారి పరిశీలిస్తే...

#### అంతా కల్లాస్

ఈ భూబకాసురులు టార్గెట్ ఫిక్స్ చేస్తే రాత్రికి రాత్రే మట్టి అంతా కల్లాస్ చేసేస్తారు అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఫరూఖ్‌నగర్ మండలం దేవునిబండతండా, గంట్ల వెల్లి, కమ్మదనం, సోలీపూర్ తదితర గ్రామాల్లోని రైతుల పొలాల్లో విచ్చల విడిగా చదును పేరుతో మట్టిని కొల్లాగొట్టేస్తున్నారు. ఆదివారం దేవునిబండతండా గ్రామ శివారులో రైతు రుప్లానాయక్ పొలంలో ఓ భూ బకాసురుడు తన సొంత జేసీపీ, టిప్పర్లు (టీఎస్ 12 యుడీ 1697) తదితర వాహనాలను తీసుకొచ్చిన పొలాలను చదును పేరుతో మట్టిని ఇష్టానుసారంగా అమ్మేస్తున్నారు. ఇదేమని అడిగితే రాత్రికి రాత్రే మొత్తం కల్లాస్ చేస్తాం అంటూ అడిగే వారిని దబాయిస్తున్నారు.

#### ప్రభుత్వ నిబంధనలకు గండి

మట్టిని అమ్ముకునే ఇలాంటి భూబకాసురులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. రైతుల పొలాలను మూడు ఫీట్ల వరకు చదును చేసుకోవచ్చు అనే నిబంధన ఉందని ఆ నిబంధనను సాకుగా చూపిస్తు చదును చేసిన మట్టిని దర్జాగా షాద్‌నగర్, పరిసర ప్రాంతాల్లోని వెంచర్లలకు, ప్రైవేటు కంపెనీలకు, ఇతర రహదారులకు ఎలాంటి అనుమతులు లేకుండా ఎదేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు సరియైన అవగాహన కల్పించి మట్టిని కొల్లగొట్టే భూబకాసురులను వెంటనే అదుపు చేయాలని పలువురు పర్యావరణ పరిరక్షణ సభ్యులు, ప్రజలు కోరుతున్నారు. మరి ఇలాంటి భూ బకాసురులపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక అమ్యామ్యలకు తలొగ్గుతారో వేచిచూద్దాం.

## ఖానాపూర్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదం

### పాల ట్యాంకర్ ఢీ ..యువతి మృతి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** పాల ట్యాంకర్ ఢీ కోని యువతి మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. యువతి ఇబ్రహీంపట్నం నుండి ఆగపల్లి వైపు పోతున్న బస్సు దిగి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ గేట్ సమీపంలో రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాదు వైపు వెళ్తున్న పాల ట్యాంకర్ ఎపి29టిఏ 4250 అతి వేగంతో యువతిని ఢీకొంది. యువతి అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన యువతి వివరాలు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామానికి చెందిన పంది ప్రత్యూష (19)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 10(ప్రభాత వార్త) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి ఆదివారం తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతయ థావిధిగా ప్రతి సోమవారం కొనసాగిస్తామని అన్నా రు. ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 10(ప్రభాత వార్త):** నేడు విద్యుత్‌కు అంతరాయం ఏర్పాడుతుందని ఏఈ చక్రపాణి ఆదివారం తెలి పారు. ఆయన మాట్లాడుతూ..నేడు(సోమవారం) శంషాబాద్ 220కేవీ సబ్‌స్టే షన్ నుంచి తిమ్మాపూర్ 132కేవీ రైల్వే సబ్ స్టేషన్‌కి కొత్తలైన్ వేయుటకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్యం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉపకేంద్రాలు నాగారం, పెండ్యాల, అమీర్పేట్, కొల్లపడకల్, గట్టుపల్లిలల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పాడుతుందని తెలిపారు.

